# సంగారెడ్డి పథకాల సర్వే తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టిమాణిక్యం...... సంగారెడ్డి పట్టణంలోని 33 వ వార్డులో గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మికంగా పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, మరియు రేషన్ కార్డు, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వేను ఆమె తనిఖీ చేశారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా ఈ సర్వే చేపడుతున్నట్టు వారు తెలిపారు. ఇలాంటి అవినీతి జరగకుండా సర్వే చేయాలని సర్వే అధికారులకు ఆమె సూచించారు. ఇలాంటి బాధ్యత రహితమైన అవకాశం అప్పజెప్పిన తీరును బట్టి వారు సర్వే చేయడం అబద్ధం గా మారితే వారిని సస్పెండ్ చేయడం గాని ఉద్యోగంలో నుంచి తీసేయడం గాని జరుగుతుందని ఆమె తెలిపారు. ఇలాంటి అప్పుడు అందరూ బాధ్యత రైతంగా పనిచేస్తున్నారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో 33వ కౌన్సిలర్ నాగరాజు డి ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే షురూ కలెక్టర్ రాహుల్ రాజ్



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధిఆంజనేయులు..గురువారం మెదక్ జిల్లా రామాయంపేటలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు రామాయంపేట మండలం కాట్రయల గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లకు విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం జీవనం సాగిస్తారు? పొలం ఉందా? ఎన్ని ఎకరాలు ఉంది? వంటి తదితర వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు.లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు.సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు.అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు.అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రామాయంపేట ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్, రామాయంపేట తాసిల్దార్ రజని, , మండల అభివృద్ధి అధికారి , ఆయా మండలాల, గ్రామాల, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోజు కరెంట్ కూ అతరాయం....



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ శుక్రవారం. ఫీడర్ మెయింటెనెన్స్ %డ% పీ ఎం ఐ పనుల కారణంగా కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు .ఫీడర్లు 1) రాంపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ ఆర్టీసి కాలనీ ఫీడర్ 12:00 ఉదయం నుండి 3: 00మధ్యహ్నం శ్రీనివాస్ నగర్ కాలనీ, ఆర్టీసి కాలనీ, రిక్వెల్‌ఫోర్డ్ పాఠశాల, ఓ యు కాలనీ, మధురా నగర్, టి పి ఎస్ పుష్ప, ఎల్మోట్ కాలనీ, సిరిపురం కాలనీ, ప్రకృతి కాలనీ,పి సి ఆర్ ఎన్‌క్లేవ్, ఎస్ ఎల్ ఎన్ ఆర్ ఎన్‌క్లేవ్, కృష్ణారెడ్డి కాలనీ. 2) యాద్గారపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ యాద్గారపల్లి ఫీడర్ 10:00 నుండి 12:00 మధ్యహ్నం వరకు, కవర్ చేయబడిన ప్రాంతాలు యాగ్దార్‌పల్లి గ్రామం, చిత్రరమ్మ దేవాలయం, టింబర్ డిపో, ఎస్ సి కాలనీ, యాగదర్‌పల్లి గ్రామం, రామస్వామి కాలనీ, యాద్గారపల్లి ఏ జి ఎల్, 3) కీసర సబ్ స్టేషన్ నుండి 11కేవీ కలెక్టర్ ఆఫీస్ ఫీడర్ 11:00 నుండి 02:00 మధ్యహ్నం వరకు,నూకలగూడెం, రెడ్డిగూడెం, కీసర గుట్ట పడాలు లలో కరెంట్ కూ అంతరాయం కలుగుతుంది అని సంబంధిత అధికారులు తెలిపారు.

# మేడ్చల్ మున్సిపల్ లో పలు శంకుస్థాపన ప్రారంభ కార్యక్రమాలు

## -పాల్గొన్న ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్





మేడ్చల్ వాస్తవ తెలంగాణ:మేడ్చల్ నియోజకవర్గం లోని మేడ్చల్ మున్సిపల్ పరిధిలో 44.కోట్ల నిధుల తో సిసి రోడ్లు,మరియు పలు అభివృద్ధి శంకుస్థాపన లో ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ ఛైర్మెన్ దీపాక నర్సింహా రెడ్డి,గారి తో కలిసి శంకుస్థాపన పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు,కోఆప్షన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ భరోసా నిధులు అందుతాయి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధిటి మాణిక్యం...... సంగారెడ్డి జిల్లాలో అర్హులైన రైతులందరికీ జనవరి 26వ తేదీ తర్వాత రైతు భరోసా నిధులు జమ చేస్తామని టీజీఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి అన్నారు. సంగారెడ్డి లోని ప్రభుత్వ అతిథి గృహంలో తెలంగాణ రైతు రక్షణ సమితి క్యాలెండర్ గురువారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను నిలబెట్టుకుందని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి వివిధ పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి ముందంజలో ఉన్నారని ఆమె తెలిపారు. ప్రస్తుతం రైతులందరికీ రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఆరు గ్యారంటీలు అమలు అయినట్లేనని ఆమె తెలిపారు నుంచి సర్వే జరుగుతుందని అలాంటప్పుడు రైతులకు మేలు జరుగుతుందని ఆమె తెలిపారు ఇందిరమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డులు రైతు భరోసా నిధులు ఏవైనా గాని పకడ్బందీగా సర్వే చేసి వేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి ఆర్డీవో రమాదేవి..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి(ఆంజనేయులు):గురువారం మెదక్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తును ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతోన్న సర్వే సరళిని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్ లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దాం.....



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్బీశంకర్పల్లి పట్టణ కేంద్రంలోని బీడీఎల్ చౌరస్తా దగ్గర 32 కోట్ల నిధులతో నీటి సరఫరా అభివృద్ధి పథకం పనులకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మరియు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే కాదయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శవంతమైన అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాతా విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్లు పార్సి రాధా బాలకృష్ణ, లక్ష్మమ్మ రాంరెడ్డి, బిసోలా సంధ్యారాణి అశోక్, శ్వేతా పాండురంగారెడ్డి, లక్ష్మమ్మ రాంరెడ్డి, శ్రీనాథ్ గౌడ్, కౌన్సిలర్లు మరియు నాయకులు బిజెపి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కు వ్యవసాయేతర భూముల సర్వే

## -జెడ్పీ సీఈవో ఎల్లయ్య, ఆర్డీవో జయచంద్ర రెడ్డి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి రైతులకు ఇవ్వనున్న రైతు భరోసా పై వ్యవసాయేతర మరియు వ్యవసాయానికి పనికిరాని భూముల సర్వే చేస్తున్నట్లు జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఆర్డీవో జయ చంద్ర రెడ్డిలు తెలిపారు మండలంలోని నాగులపల్లి దాతర్ పల్లి గ్రామాలలో వ్యవసాయానికి ఉపయోగంలో లేని భూములను సర్వే నిర్వహించినట్లు తెలిపారు, పట్టా భూమి ఉన్నప్పటికీ వాటిలో నిర్మాణాలు ఉన్న వాటిని గుర్తిస్తున్నట్లు తెలిపారు వ్యవసాయానికి ఉపయోగంలో లేని భూములను ఆ భూములలో ఉన్న నిర్మాణాలను గుర్తించి భూములు రైతు భరోసా కు అనర్హులుగా గుర్తిస్తున్నట్లు తెలిపారు ఈ సర్వేలో తాసిల్దార్ విజయ లక్ష్మి, ఎంపీడీవో శేషాద్రి, మండల వ్యవసాయ అధికారి గంగమల్లు, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ ప్రభు దాస్, సింధు రెడ్డి, సంతోష్,సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూర్ గ్రామంలో స్వర్గీయ శ్రీ పబ్బతి నరసింహ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పబ్బతి క్రికెట్ టోర్నమెంట్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూరు గ్రామంలో స్వర్గీయ పబ్బతి నరసింహారెడ్డి జ్ఞాపకార్థ%శీ% వారి కుమారుడు క్రికెట్ టోర్నమెంట్ రత్నాకర్ రెడ్డి పిఎసిఎస్ ఛైర్మెన్ వారి కుటుంబ సభ్యుల తరుపున క్రికెట్ టోర్నమెంట్ ని త్రవహించడం జరిగింది. ఈ టోర్నీ లో 8 జట్లు పాల్గొన్నాయి దీంట్లో సందర్భంగా గురువారం రోజు జరిగిన ఫైనల్లో కమండోస్ లెవెన్ విజేత గా నిలిచింది రన్నర్ గా రైజింగ్ టైటాన్స్ నిలిచింది ఈ టోర్నీ కి ముఖ్య అతిథిగా చింతా ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే గహాజరై ఇరు జట్ల కెప్టెన్లు రాకేష్ , జ్ఞానేశ్వర్ మరియు క్రిడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బతి రత్నాకర్ రెడ్డి పిఎసిఎస్ ఛైర్మెన్ తొంట యాదమ్మ క్రిష్ణ తాజా మాజీ ఎంపీపీ పెద్దగోల్ల ఆంజనేయులు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గడిల సుధీర్ రెడ్డి సుదర్శన్ మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి ముబారాక్ పూర్ మాజీ సర్పంచ్ టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సయ్యద్ చోటు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొల్ల నవీన్ పంచాయతీ కార్యదర్శి అనిల్ గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి సురేష్ శేఖర్ గౌడ్ సతీష్ గౌడ్ శ్రీకాంత్ ప్రవీణ్ మల్లేశం ఫయ్యాజ్ పాల్గొన్నారు.

# ఘనంగా అభయ ఆంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం...... సంగారెడ్డి పట్టణం లోని పోతిరెడ్డిపల్లి నుండి సండే మార్కెట్ లోని అభయ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం హనుమంతుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను జరిపించారు మహిళలు లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధతో జరిపించారు పిల్లలు పూజించిన పుష్పాలను హనుమంతుడికి సమర్పించారు .అనంతరం అందరూ కలసి పుష్పాభిషేకం చేసి అభయ ఆంజనేయుని దర్శించుకుని యోగ్యం అందరికీ ఉండదని ఇలాంటి గుడికి రావడం అందరి అదృష్టంగా భావిస్తున్నామని అర్చకులు కూడా అభయ ఆంజనేయ స్వామిని రోజు ఊహించుకుంటే కోరికలు తీరుతాయని వారు తెలిపారు. ఇలాంటి అప్పుడు పట్టణంలోని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం అనంతరం ఆలయ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే ను కలిసిన నగర ఉప్పర సంఘం నాయకులు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం....... సంగారెడ్డి లోని జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను ఉప్పర సంఘం నాయకులు గురువారం కలిశారు. ఈనెల 20వ తేదీన జరిగే సంఘం సమావేశం క్యాలెండర్ ఆవిష్కరణకు హాజరుకావాలని ఎమ్మెల్యేను కోరారు. నగర ఉప్పర సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మురళి మాట్లాడుతూ, ఉప్పర సంఘాలకు ఉప్పరి పని చేసే కార్మికులకు ఎమ్మెల్యే గారి చేత రోజు గారి వేతనాలను గురించి మాట్లాడే విషయం ఆయన ఉప్పర సంఘాలకు మంచి చేశారని తెలియజేశారు. ఇలాంటి అప్పుడు ఆయన చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరుగుతుందని మురళి తెలిపారు. ఉపాధ్యక్షులు రవి మల్లేశం శ్రీనివాస్ పాండు సాయికుమార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల రూప కల్పనే ప్రథమ లక్ష్యం.. ఎంపీ ఈటెల రాజేందర్, ఎంఎల్ఏ మల్లారెడ్డి..

### 1.43 లక్షలతో నూతన పట్టణ ఆరోగ్య ఉపకేంద్రం కూ శంకుస్థాపన...



కీసర,వాస్తవ తెలంగాణ న్యూస్:నాగారం మున్సిపల్ పరిదిలోని రాంపల్లి లో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. 143.00 లక్షలతో (కోటి నలబై మూడు లక్షలు) నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%ఖూఎజ%) ను మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, శాసన సభ సభ్యులు చామకూర మల్లారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, వివిద వార్డ్ ల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు, ఆరోగ్య శాఖ అదికారులు బి ఆర్ ఎస్ పార్టి నాయకులు, బిజేపీ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతలోనే మానసిక ప్రశాంతత

**-డా. సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లీ జనవరి 16(వాస్తవ తెలంగాణ ):కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింత లోనే మానసిక ప్రశాంతతను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల, మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు, రాన్నున్న రోజుల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో అన్ని కమిటీలో పూర్తి స్థాయిలో నియామకాలు చేపడుతామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాదు ప్రతాపరెడ్డి మరియు బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీ ముప్పు రాంరెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసినా కీసరగుట్ట నూతన చైర్మన్ నారాయణా శర్మ



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కీసరగుట్ట చైర్మన్ తటాకం నారాయణ శర్మ కీసర మండల మాజీ జెడ్పిటిసి ముప్పు రాంరెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం కీసర గుట్ట చైర్మన్ గా ఎన్నికైన సంధర్భంగా తటాకం నారాయణ శర్మ కూ ముప్పు రాంరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



కూకట్ పల్లీ జనవరి 16(వాస్తవ తెలంగాణ ):కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజల నిర్వహించారు అనంతరం అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల పై అమ్మవారు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో మెగా జాబ్ మేళా




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట:తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ సహకారంతో మెగా జాబ్ మేళా ను ఈనెల 18వ తేదీన నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.తమ కళాశాలలో నిర్మాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళాలో పదికి పైగా ప్రముఖమైన ఫార్మా కంపెనీలు, సాఫ్టేర్ కంపెనీలు, ఇతర కంపెనీలు పాల్గొంటున్నాయని ,ఈ జాబ్ మేళా కు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, బీటెక్, ఎంటెక్, ఏదైనా పీజీ, ఎం ఫార్మసీ, బి ఫార్మసీ, ఏఎన్ఎం, జిఎన్ఎమ్ వంటి విద్యార్హతలు కలిగిన స్త్రీ, పురుషులు ఎవరైనా అర్హులని, ఈ జాబ్ మేళాకు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్నటువంటి ఎవరైనా హాజరు కావచ్చునని తెలిపినారు. ఆయా కంపెనీలు అభ్యర్థుల విద్యార్హతలను బట్టి వేతనాలు వేతనాలను చెల్లిస్తాయని, అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్స్ తో పాటు ఆరు సెట్ల రెసుమ్, సంబంధిత అర్హతలు కలిగిన జిరాక్స్ కాపీలను, ఆధార్ కార్డ్ మరియు రేషన్ కార్డులను కలిగి ఉంటే వాటి జిరాక్స్ కాపీలను తీసుకొని హాజరు కావాలని తెలిపినారు. ఈ జాబ్ మేళాలో దేశములోని ప్రధానమైన కంపెనీలు పాల్గొంటున్నాయని అభ్యర్థులు తమ అర్హతలను బట్టి ఆయా కంపెనీలలో ఉపాధి ని పొందుటకు అవకాశం ఉందని తెలిపినారు. ఈ జాబ్ మేళా 18వ తేదీన ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు కొనసాగుతుందని తెలిపినారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి ఎంపీ ఈటెల రాజేందర్ ఆద్వర్యంలో భారీగా చేరికలు

### -బీజేపీ పార్టి పటిష్టతకు కృషీ చేస్తున్నా నాగారం చైర్మన్ చంద్రారెడ్డి...



మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ రాంపల్లి పరిధిలో వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండల కేంద్రనికి చెందినా గ్రామపంచాయతీ కాంగ్రెస్ మాజీ వార్డు మెంబర్ మరియు ఎంపీపీఎస్ , ఎస్ఎంసి చైర్మన్ ముడిమ్యాల జంగయ్య నీ నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి లో చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి సహకారంతో మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ భారతీయ జనతా పార్టీ కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.బిజేపీ పార్టి పటిష్టతకు కృషీ చేస్తున్నా నాగారం మున్సిపాలిటీ చైర్మన్, బిజేపీ నాయకులు చంద్రారెడ్డి నీ ఎంపీ ఈటెల రాజేందర్ అభినందించారు. బిజేపీ పార్టీ బలోపితానికి బీజేపీ పార్టీ ప్రతి కార్యకర్త నిర్విరామంగా కృషి చేయాలని చంద్రారెడ్డి కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ , వికారాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్, పూడూర్ మండల అధ్యక్షులు,తుంపల్లి రాఘవేందర్ ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు పేద, మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. భావి భారత పౌరులను తయారు చేయడంలో ప్రతి ఉపాధ్యాయుడి పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి పి.రాఘవేంద్ర రెడ్డి, సంగం సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణ, తరగతులను శుభ్రంగా ఉంచాలి

### -మండల విద్యాధికారి ఎన్.శంకర్



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి మరియు గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రతి ఉన్నత, ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల యొక్క తరగతి గదులు, పాఠశాల ఆవరణ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని,ప్రతి పాఠశాలకు స్కావెంజర్ ఉన్నందున వారి యొక్క సహకారం తీసుకొని పాఠశాలను మరియు తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా తరగతి వారీగా ప్రాథమిక స్థాయిలో రావలసిన సామర్థ్యాలను అందరు విద్యార్థులకు వచ్చే విధంగా చూడాలి తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం భానుప్రకాష్,టీచర్ సుజాత,సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## 23వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభం చేసిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

### 23వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్, యం ఎల్ సి,ఎంపి,ఎమ్మెల్యే,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్



మేడ్చల్ వాస్తవ తెలంగాణ:మేడ్చల్ జిల్లా కేంద్రంలోని,మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,యం ఎల్ సి,మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్,మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి,మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని గుర్తు చేశారు.మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ కురుమ,మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్ కురుమ,మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు పెంజర్ల భాస్కర్ యాదవ్,కౌడే శ్రీశైలం కురుమ,ఒగ్గు వినోద్ కురుమ,మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సొసైటీ డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ముఖ్య నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూఐ నాయకులు మహిళా నాయకురాలు,బి సి సెల్,ఎస్ సి సెల్,మైనారిటీ,సేవాదళ్,ఎస్ టి సెల్,మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల మాజీ చైర్మన్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ వార్డ్ సభ్యులు,మాజీ డైరెక్టర్లు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు,బూత్ కమిటీ స్థాయి నాయకులు,వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లోని సీట్లకు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తుల ఆహ్వానం..

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు):గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతి ప్రవేశాలు,టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ .గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీల కొరకు ప్రవేశాలు,టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వతరగతిప్రవేశాలు,టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్,మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందు కోసం దరఖాస్తులను వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలన్నారు.అలాగే దరఖాస్తులకు చివరి తేదీ వచ్చే నెల ఫిబ్రవరి 1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదిన ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి:1. కులం సర్టిఫికేట్ నెంబరు .2. ఆదాయం సర్టిఫికెట్ నెంబరు .3. ఆధార్ కార్డు నెంబర్ 4. బర్త్ సర్టిఫికేట్ .5. ఫొటోలు.6.

## డ్రగ్స్ రహితసమాజం కోసం యువత కృషి చేయండి




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..... విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఆఖరి శాఖ సీలు శ్రీనివాస్ రెడ్డి మరియు, అనుదీప్ తెలిపారు. బుధవారం తార డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత మరకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు . తార డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారంతో జిల్లా స్థాయి మత్తు పదార్థాల వినియోగం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వివిధ రూపాలలో నేటి యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాలను స్వీకరిస్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని జీవితం అమూల్యమైందని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండడమే కాకుండా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ డిపార్ట్మెంట్కు అందించి వినియోగాన్ని రూపుమాపాలని తెలిపారు. మత్తు పదార్థాలకు మానసికంగా అనేక ఆరోగ్యకరమైన సమస్యలు వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం ప్రధానంగా గంజాయి ఆల్ఫా జాల్ గుడుంబా ఎక్కువగా పెరిగిందని వీటి బారిన యువత ఎక్కువగా పడి జీవితాలను నాశనం చేసుకో ఉన్నారని మత్తు పదార్థాలను అమ్మినా కొన్న నేరమని మట్టి మట్టి పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ డిపార్ట్మెంట్ ఆప్కారి శాఖకు తెలియజేయాలని వారి యొక్క వివరాలు గొప్పగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ అందిప్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను వినియోగించి యువత తమ జీవితాలను నాశనం చేసుకోవాలని మనందరం ఉమ్మడిగా మత్తు పదార్థాలను వినియోగంపై పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ యొక్క రిసార్ట్స్ పర్సన్ మురళి, ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్, జగదీష్, నిర్మల, సునీత, వాలంటీర్లు అనిల్ రెడ్డి సాయిరాం అజయ్ పాల్గొన్నారు

## బహుళ లక్ష్యాలతో స్పాడెక్స్ మిషన్

### -నైపుణ్యోపన్యాసంలో పేర్కొన్న ఎన్ఆర్ఎస్ సీ పూర్వ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) డిసెంబర్ 30న అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పాడెక్స్ మిషన్ బహుళ లక్ష్యాలతో కూడుకున్నదని, భవిష్య పరిశోధనలకు మరింత ఊతమిచ్చేదని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్ సీ) పూర్వ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ యలమంచిలి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇస్రో సంచలనాత్మక స్పాడెక్స్ మిషన్ తో సంబంధం ఉన్న అనేక సాంకేతిక సవాళ్లను ఆమె వివరించారు.స్పాడెక్స్ మిషన్ కేవలం ఉపగ్రహ ప్రయోగం మాత్రమే కాదని, స్పేస్ డాకింగ్ ప్రయోగంపై దృష్టి సారించిన సమగ్ర చొరవను సూచిస్తోందని పద్మజ ఉద్ఘాటించారు. పలు స్టార్టప్ లు, విశ్వవిద్యాలయాల సహకారంతో మొత్తం 24 పేలోడ్లతో ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే ఉపగ్రహ తనిఖీ, మరమ్మతు, అంతరిక్ష శిథిలాల తొలగింపు, మానవ అంతరిక్ష కార్యక్రమాలు, అంతరిక్ష కేంద్రాల నిర్మాణం, ఫార్మేషన్ ఫ్లయింగ్ తో సహా అనేక క్లిష్టమైన విధులను సులభతరం చేస్తుందన్నారు.అధునాతన డాకింగ్ మెకానిజమ్స్, సెన్సార్లు, యాక్యుయేటర్లు, ఖచ్చితమైన కక్ష్య నిర్ధారణ అల్గారిథమ్, స్వతంత్ర (అటానమస్) డాకింగ్ అల్గారిథమ్, ఇంటర్-శాటిలైట్ కమ్యూనికేషన్, పవర్ ట్రాన్స్ ఫర్ మెకానిజమ్స్ తో సహా స్పేస్ డాకింగ్ లో చేపట్టే పలు వినూత్న సాంకేతికతలను పద్మజ వివరించారు. అంతరిక్ష వాహక నౌక యొక్క స్వయంప్రతిపత్త డాకింగ్ కోసం రూపొందించబడిన స్వీయ-హోల్డ్ డౌన్ ఫీచర్ తో డ్యూయల్-లివర్ రిజిడైజేషన్ మెకానిజంను కూడా విశదీకరించారు. రెండెజౌస్, డాకింగ్, కాంపోజిట్ కంట్రోల్, అన్ డాకింగ్, నార్మల్ ఫేజ్ ఆపరేషన్ల దశలతో సహా డాకింగ్ టెక్నాలజీ ప్రదర్శనల క్రమాన్ని పద్మజ తెలియజేస్తూ, ఈ ఛేజర్, టార్గెట్ లు రెండేళ్ల పాటు సేవలందించేలా రూపకల్పన చేశారన్నారు.

## స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు పేద, మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. భావి భారత పౌరులను తయారు చేయడంలో ప్రతి ఉపాధ్యాయుడి పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి పి.రాఘవేంద్ర రెడ్డి, సంగం సభ్యులు పాల్గొన్నారు.

## 24 మంది ఏఎస్ఐలకు ఎస్ఐగా పదోన్నతులు




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం........ సంగారెడ్డి జిల్లాలోని 24 మంది ఏఎస్ఐలకు ఎస్సైలుగా పదోన్నతి కల్పిస్తూ మల్టీజోన్-2 ఐ జి సత్యనారాయణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 30 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి లేని వారికి ఎస్సైలుగా పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన ఈఎస్ఐలు ఎస్సైలుగా అయినటువంటి వారికి సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాలు రిమార్క్ లేని ఉద్యోగం చేసిన వారు వారికి ప్రమోషన్ రావడం అనేది గర్వకారణమని ఆయన తెలిపారు. ప్రతి శాఖలో పదోన్నతులు ఉంటాయి కానీ పోలీస్ శాఖలో నిరంతరం పనిచేసే ఏ తప్పు లేకుండా ప్రమోషన్ ఉంటుందని ఆయన తెలిపారు.

## నాలా పనులను పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



కూకట్ పల్లీ జనవరి 16(వాస్తవ తెలంగాణ ):కూకట్ పల్లీ సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు హోలిస్టిక్ ఆసుపత్రి ప్రాంగణంలో చేపడుతున్న వరద కాలువ పనులు ను గురువారం జి హెచ్ ఎమ్ సి ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, ప్రజల సహకారంతో పనులు వేగంగా జరుగుతున్నాయని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని, శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794